పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి

తలమడుగు, సెప్టెంబర్ 30 : పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని ఎంపీవో చిలుకూరి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్య పనులు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయంలో చేస్తున్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

9న కాన్షీరాం వర్ధంతి

ఎదులాపురం,సెప్టెంబర్ 30 : మాన్యశ్రీ కాన్షీరాం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని అక్టోబర్ 9వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఆదిలాబాద్‌లోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ రత్నపురం తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి విజయంతి చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కత్తెర్ల లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు చిలుముల పంచాక్షరి, ఆదిలాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీహరి, సభ్యులు సురేశ్ అనిల్ పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, సెప్టెంబర్ 30: తాగునీటి సరఫరాకై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్ఈ సురేశ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో సిబ్బంది పాత్ర కీలకమన్నారు. కాని కొన్ని సార్లు చిన్నచిన్న మరమ్మతులు తెలియక నీరు, సమయం వృథా అవుతుందన్నారు. కావున సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పైప్‌లైన్ మరమ్మతులు, వాల్వ్ రిపేర్, నల్లా కనెక్షన్లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఈ సురేందర్, సిబ్బంది, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సోన్, సెప్టెంబర్ 30 : సోన్ మండలం గంజాల్ గ్రామానికి చెందిన దర్శనం సురేశ్ కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం బాధిత కుటుంబానికి 2006-07 పదో తరగతి చదివిన తోటి స్నేహితులందరూ కలిసి రూ. 50వేల ఆర్థిక సాయం చేశారు.

పశు వైద్య కేంద్రం తనిఖీ

తలమడుగు, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రాన్ని సోమవారం జేడీ కిషన్ తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. మండలంలోని పశువులకు సంబంధించిన వివరాలు, వెటర్నరీ అసిస్టెంట్ హరీశ్‌ను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉండి పశువులకు వైద్య అందించాలని సూచించారు. ఆయన వెంట పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

రైతు రుణమాఫీ దీక్షలో పాల్గొన్న మండల వాసులు

లోకేశ్వరం, సెప్టెంబర్, 30 :హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టిన రైతు రుణమాఫీ దీక్షలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో పాటు లోకేశ్వరం మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు జయసాగర్ రావు, మేకల రమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

బీరువా విరాళం

భైంసాటౌన్, సెప్టెంబర్ 30 : మండలంలోని వానలపాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సోమవారం మోరే కౌసల్య ఆమె భర్త మోరే దేవరావ్ జ్ఞాపకార్థం రూ.9వేల విలువ గల బీరువాను విరాళంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు పసుల గంగాధర్ ఆమెను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తాయని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని రణదివేనగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అతిథి భోజనాన్ని ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన కలెక్టర్‌ను విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు గీసిన చిత్రాలను కలెక్టర్‌కు చూపించగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ప్రధానోపాధ్యాయులు, వసుధ ఫౌండేషన్ ప్రతినిధి భూపతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అడిషనల్ డైరెక్టర్ సంజయ్ కుమార్ జైన్

ఎదులాపురం, సెప్టెంబర్ 30 : తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (ఇండియన్ రిజర్వ్) ఆదిలాబాద్‌లోని యాపల్‌గూడలో హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్‌ను జనరల్ ఆఫ్ పోలీస్, టీజీఎస్పీ బెటాలియన్స్ అడిషనల్ డైరెక్టర్ సంజయ్ కుమార్ జైన్ ప్రారంభించారు. సోమవారం కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం, బెటాలియన్ కమాండెంట్ నితికపంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పలు విషయాలపై చర్చించారు.

అధికారులకు సన్మానం

అధికారులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం, సెప్టెంబర్ 30 : పబ్లిక్ హెల్త్‌లో పని చేస్తున్న అధికారులకు ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ శాలువాలతో సన్మానించారు. పబ్లిక్ హెల్త్ ఏఈ నుంచి డీఈగా ఉద్యోగోన్నతి రావడంతో ఏఈ అరుణ్, అలాగే మరో ఏఈ హరిభువన్, బదిలీ నిమిత్తం నిర్మల్ వెళ్లారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ గంగాధర్, నాయకులు, ధమ్మపాల్, విఠల్, సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబురాలు

తలమడుగు/సారంగాపూర్/భైంసాటౌన్/ముథోల్/కుభీర్/ఖానాపూర్/దస్తురాబాద్, సెప్టెంబర్ 30 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు. రకరకాల పూలతో అందంగా బతుకమ్మలన పేర్చారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు.

తానూర్: వాగ్దేవి పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినిలు, ఉపాధ్యాయులు

సారంగాపూర్: జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో...

ఖానాపూర్: ఏఆర్ఎస్ కళాశాలలో..

అమరవీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 30 : ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపానికి రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కలిసి సందర్శించారు. అనంతరం అమరవీరుల స్తూపాం వద్ద సంప్రదాయంగా పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల స్తూపాన్ని అభివృద్ధి చేసేందుకు, నాగోబా ఆలయ అభివృద్ధికి రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే ఏమాయికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు ఉత్పాదక రైతు సంఘం జిన్నింగ్ మిల్లును వారు సందర్శించారు. జిన్నింగ్ మిల్లుతో పాటు రైతు సంఘంలో ఉన్న ఆదివాసీ గిరిజన రైతులు, రైతు ఉత్పాదక రైతు సంఘం సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2016 నుంచి నేటి వరకు జిన్నింగ్ మిల్లు ద్వారా 162 కోట్ల వ్యాపారం చేశామని రైతులు తెలిపారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలని ఆయన అడగగా, 100 కోట్లు మంజూరు చేస్తే వాటి ద్వారా ధారం మిల్లును ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన రైతులు కలిసి జిన్నింగ్ మిల్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిన్నింగ్ మిల్లు విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలోఐటీడీఏ ఏపీవో జనరల్ వసంత్‌రావ్, ఐఎఫ్‌సీఎల్, రైతు ఉత్పాదక రైతు సంఘం చైర్మన్ మెస్రం జంగుబాబు, ప్రధానకార్యదర్శి పెందూర్ భగ్వంత్‌రావ్‌పటేల్, సీఈవో కమలాకర్, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, పట్టణ అధ్యక్షుడు జహీర్, మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, నాయకులు పాల్గొన్నారు.

నాగోబా ఆలయంలో పూజలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 30: కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయంలో రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నాగోబాను దర్శించుకున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మెస్రం వంశీయులు నాగోబా ఆలయ చరిత్రతోపాటు జాతర ఉత్సవాలు, మెస్రం వంశీయుల సంస్కృతీ సంప్రదాయలను ఆయనకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ, ఐటీడీఏ ఏపీవో జనరల్ వసంత్‌రావ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, కెస్లాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, అధికారులు పాల్గొన్నారు.

సూర్జాపూర్ అడవుల్లో పెద్ద పులి సంచారం ?

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 30: ఖానాపూర్ మండలం సూర్జాపూర్ అడవులలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రెండు రోజుల క్రితం సూర్జాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ సూర్జాపూర్ నుంచి నల్దుర్తి వెళ్లే మార్గంలో ఓవాగు వద్ద రోడ్డుపై పులి కనిపించినట్లు తెలిపారు. ఈ విషయమై అటవీ శాఖ అధికారులను అడుగగా మా దృష్టికి సైతం వచ్చిందని పులికి సంబంధించిన ఆనవాలు ఈ ప్రదేశంలో ఏమి కనిపించలేవన్నారు. అది చిరుతనో, హైన కావచ్చు అని అధికారులు తెలిపారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక

బోథ్, సెప్టెంబర్ 30: బోథ్ మండలంలో 2023-24 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ చేపట్టారు. 33 గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన 446 పనులకు గాను రూ.5,91,30,373 నిధులకు సంబంధించి పనుల వివరాలను వెల్లడించారు. గ్రామాల స్థాయిలో చేపట్టిన తనిఖీల వివరాలను పనుల వారీగా సామాజిక తనిఖీలో రిసోర్స్ పర్సన్లు వెల్లడించారు. అక్కడక్కడ చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగినట్లు వేదికలో వెల్లడైంది. వర్క్ ఆర్డర్ లేకుండానే పనులు జరిగినట్లుగా గుర్తించారు. కొంత మంది కూలీలు పనులకు రాకున్న వచ్చినట్లుగా మాస్టర్లలో హాజరు నమోదు చేసి అకౌంట్లలో డబ్బులు వేసినట్లుగా తనిఖీల్లో వెల్లడైంది. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు నిధులు రికవరీ చేయాలని ఆడిట్‌లో అడిషనల్ పీడీ వెల్లడించారు. సమావేశంలో ఏపీడీ కృష్ణారావ్, అంబుడ్స్‌మెన్ వీణ, ఎస్ఈఆర్పీ మహేశ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో జీవన్ రెడ్డి, ఏపీవో జగ్దేరావ్, టీఏలు, ఎఫ్ఏలు, ఆయా గ్రామాల కూలీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 30 : తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ ఘటనను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ మఠం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రచరక్ శివకుమార్ మాట్లాడుతూ లడ్డూ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకుడు నారాయణ, కార్యదర్శి గిత్తే రవి కుమార్, ఉత్సవ సమితి అధ్యక్షుడు హన్మాండ్లు, రాఘవేంద్రనాథ్ యాదవ్, శ్రీరాంశర్మ, రజని, రేఖ, శారద పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాద్ కల్తీ అంశంపై ఏపీ ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఇందూర్ విభాగ్ ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పతికే రాజేందర్, జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జాదవ్ విఠల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్ యాక్టు అమలు

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 : నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నందున డీఎస్పీ, ఇతర ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎలాంటి మరణ ఆయుధాలను కలిగి ఉండవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రిజర్వేషన్లు అమలు చేయాలని దీక్ష

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 : నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా నవ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆప్క గజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఈదీక్ష శిబిరానికి మున్సిపల్ చైర్మన్ హాజరై తన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ట్రెజరీ అధికారిగా సరోజ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30: నిర్మల్ జిల్లా ట్రెజరీ అధికారిగా ఎస్ సరోజ సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఇది వరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో డిప్యూటీ డైరెక్టర్‌గా (అకౌంట్స్) ఆమె విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను కార్యాలయ ఉద్యోగులు అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 :నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అండర్-14 బాలుర క్రికెట్ ఎంపిక పోటీలను మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ వాణి, ఎంఈవో నాగేశ్వర్ రావు, స్కూల్ గేమ్ సెక్రటరీ రవీందర్, పోటీల నిర్వాహకులు వన్నెల భూమన్న, సాఫ్ట్ బాల్ సెక్రటరీ అన్నపూర్ణ, పీఈటీలు పాల్గొన్నారు.

నేటి నుంచి డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ వేరిఫికేషన్

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30 : డీఎస్సీ 2024లోని 342 ఖాళీలకు సంబంధించి కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మల్‌లోని కొండాపూర్ సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో అభ్యర్థుల సర్టిఫికెట్ వేరిఫికేషన్ ఉంటుందని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 1 నుంచి 5 వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేరిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన అన్ని కేటగిరిల 1:3 అభ్యర్థులకు వారి రిజిస్టర్ మొబైల్ నంబర్, ఈ మెయిల్‌కు సందేశాలు వస్తాయన్నారు. అభ్యర్థుల జాబితా ను deonirmal. weebly. com వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు.

తలమడుగు, సెప్టెంబర్ 30 : డీఎస్సీ 2024లోని 1:3 లిస్టులో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు పరిశీలనకు వచ్చే సమయంలో విద్యార్హతలు, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్ కార్డు, ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్లు గజిటెడ్ ఆఫీసర్ చేత సంతకం చేయించి తీసుకురావాలని పేర్కొన్నారు. Schooledu. telangana. gov.in లో పొందుపర్చిన నిర్ణీత అప్లికేషన్ ఫామ్‌ను పూర్తి చేసి హాజరుకావాలని సూచించారు.

రాయితీ బస్‌పాసుల అందజేత

నర్సాపూర్ (జీ), సెప్టెంబర్ 30: మండలంలోని రాంపూర్‌లో 15 మందికి, నర్సాపూర్ (జీ)లో 20 మందికి, చాక్‌పెల్లిలో 15 మందికి, తురాటిలో ఐదుగురు అర్హులైన దివ్యాంగులకు సోమవారం 50 శాతం రాయితీ కూడిన బస్‌పాసులను ఆర్టీసీ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో ఆన్‌లైన్ రిజర్వేషన్ సిస్టమ్ ఇన్‌చార్జి టీవీ రమణ రావు, సిర్గాపూర్ సాయారెడ్డి, రమేశ్ రెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30 : నిర్మల్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వయోవృద్ధులు విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాపాలన పేరిట ప్రజారోగ్యం నిర్లక్ష్యం

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30 : ప్రజాపాలన పేరిట ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి, అడ్వొకేట్ జగన్‌మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దవాఖాన వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజారోగ్యం వ్యవస్థను ప్రభుత్వం గాలికి ఒదిలేయడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. తొమ్మిది నెలలుగా పారిశుద్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద పెరిగి ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. సమావేశంలో బీఎస్పీ సీనియర్ నాయకులు మారుతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా కత్తి విష్ణు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30: మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా కత్తి విష్ణు మాదిగను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నయమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతు దీక్షకు తరలిన బీజేపీ నాయకులు

భైంసా/కుంటాల, సెప్టెంబర్ 30 : హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ కోసం నిర్వహిస్తున్నవంటి ధర్నాకు సోమవారం భైంసా, కుంటాల పట్టణం నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. రైతులందరికి రుణమాఫీ వర్తించాలని ఈ ధర్నా చేపడుతున్నారన్నారు. తరలివెళ్లిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, దిలీప్, దశరథ్, లింగురాం, కుంటాల పార్టీ మండల అధ్యక్షుడు గుద్దేటి నర్సయ్య దిగంబర్, రజనీకాంత్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By this deed I, The under signed Sangharsh. A S/o. Kishorereddy, R/o.H.no. 6-7-93/1A, Street: Bhuktapur, Adilabad Town. Mandal & Dist. Adilabad State Telangana Pincode 504001 have changed my name to Addi Sangharsh Reddy S/o. Addi Kishore Reddy for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 30 : నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సౌకత్ హుస్సేన్ అన్నారు. సోమవారం మేడిగూడ గిరిజన ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో నాల్గవ తరగతి ఉద్యోగులతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు నారాయణ, జిల్లా ఆఫీస్ కార్యదర్శి సునీత, కార్యదర్శి సిడాం మాన్కు, గణేశ్, మారుతి, చిత్రు, పుష్పబాయి పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిగా రావుల శంకర్

బోథ్, సెప్టెంబర్ 30 : మండలంలోని ధన్నూర్(బీ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా రావుల శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల క్రితం ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో పీఎస్ హెచ్‌ఎంగా బదిలీపై అక్కడికి వెళ్లారు. అయితే తనకు చదువు నేర్పి గురువు సురేశ్ వైద్య పాఠశాలలో పని చేస్తుండడంతో హెచ్‌ఎంగా కుర్చీలో కూర్చోలేదు. సురేశ్ వైద్య ఉద్యోగ విరమణ చేయడంతో శంకర్ బాధ్యతలు స్వీకరించారు. చదువు నేర్పిన గురువును గౌరవించడం పట్ల తోటి ఉపాధ్యాయులతో పాటు ధన్నూర్(బీ) గ్రామస్తులు అభినందించారు.

పట్టణ అభివృద్ధికి సహకరించాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 :పార్టీలకు అతీతంగా ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. సోమవారం నిర్మల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎజెండాలో పేర్కొన్న అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామన్నారు. అనంతరం భైంసాకు బదిలీపై వెళ్తున్న డీఈ జాదవ్ సంతోష్‌ను శాలువాతో సన్మానించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, సెప్టెంబర్ 30 : బోథ్‌కు చెందిన పల్లెపు అడెల్లు, మహబూబ్‌ఖాన్, ఎల్లుల అడెల్లు, ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన రెడ్ల పోతారెడ్డి, పసుల లస్మవ్వ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు బొడ్డు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్ ఉన్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 30: 'పేదోల్ల బియ్యం..పెద్దల పాలు' అనే శీర్షికన సోమవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించారు. ప్రతి నెల పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌక ధరల దుకాణాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. చౌక ధరల దుకాణాల డీలర్లు కార్డుదారుల నుంచి బియ్యం సేకరించడం, కొనుగోలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం జనవరి నెల నుంచి ఇప్పటి వరకు పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో 34 కేసులు నమోదు చేసి, 872.55 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. జప్తు చేసిన బియ్యం విలువ రూ. 17 లక్షల 45 వేల వరకు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో 15 వాహనాలను సైతం పట్టుకోవడం జరిగిందన్నారు. విటమిన్‌లు కలిగిన బియ్యాన్ని కార్డుదారులు అమ్మవద్దని కోరారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

సోన్, సెప్టెంబర్ 30: సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామ శివారులో ఎస్సారెస్పీ కెనాల్ పక్కన పేకాటాడుతున్న నలుగురిని సోమవారం పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ గోపి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 9740 నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చోరీ

సోన్, సెప్టెంబర్ 30 : నిర్మల్‌లోని విశ్వనాథ్‌పేట్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. వివరాలకు వెళ్లితే... పాఠశాల తాళాలు గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి బీరువా తాళం పగులగొట్టి అందులో ఉన్న ట్యాబ్‌తో పాటు రూ. వెయ్యి నగదు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వచ్చి చూసే సరికి బీరువా తాళం పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 30: నిర్మల- భైంసా 61 జాతీయ రహదారి సిర్గాపూర్ గ్రామ సమీపంలో గల చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు దిలావర్‌పూర్ ఏఎస్ఐ భీంరావ్ తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో చెరువులో మృతదేహం లభించిందని మృతుని వివరాలు ఇంకా తెలియరాలేవని తెలిపారు. మృతుడు 30 -40 సంవత్సరాల వయస్సు ఉంటుందని బ్లాక్ కలర్ చెక్స్ షర్ట్, నల్లని ప్యాంట్ ధరించడాని తెలిపారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

నర్సాపూర్ (జీ), సెప్టెంబర్ 30: బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తికి గాయాలైన ఘటన నర్సాపూర్ (జీ)లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. రాంపూర్ గ్రామానికి చెందిన మీసాల నారాయణ నర్సాపూర్ (జీ)లో రోడ్డు దాటుతుండగా బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో అతని తలకు గాయాలు కావడంతో స్థానికులు కుటుంబీకులకు తెలపడంతో 108కి సమాచారం ఇవ్వగా నిర్మల్ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలించారు.

డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌కు వినతి

సారంగాపూర్, సెప్టెంబర్ 30: జామ్ కేజీబీవీ విద్యాలయంలో నాన్‌టీచింగ్ కింద అంటెడర్, సహాయవంట మనిషి ఉద్యోగాల్లో అక్రమాలు జరిగాయని సోమవారం చించోలి(బీ) రామోజీ కృష్ణవేణి, గ్రామస్తులు డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 9వ తేదీన ఉద్యోగాల జాబితాను విద్యాశాఖ అధికారులు ప్రకటించాల్సి ఉండగా 21 రోజులు గడిచిన జాబితాను ప్రకటించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తుల, అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన కూడా తనకు ఎంఈవో అనుకూల అభ్యర్థుల నుంచి కుల, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకుకొంటాను బహిరంగానే చెప్పడం చూస్తుంటే అధికారి ఎంత అవినీతి, అవకతవకలకు పాల్పడుతున్నాడని బాధితురాలు కృష్ణవేణి తెలిపారు. అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 30 : ఉట్నూర్ మండలం ఆందోలి గ్రామ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనంపై నుంచి ఓ వ్యక్తి పడిపోయాడు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఉట్నూర్ నుంచి ఇంద్రవెల్లికి వెళ్తుండగా మార్గమధ్యంలో ప్రమాదానికి గురైన వ్యక్తిని చూసి వాహనం ఆపి వెంటనే అంబులెన్స్ రప్పించి ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు పంపించి మానవత్వం చాటుకున్నారు.

హత్య కేసులో షూరిటీ ఇచ్చిన ఇద్దరికి మూడు నెలలు జైలు

ఎదులాపురం, సెప్టెంబర్ 30: ఆదిలాబాద్ లోని కేఆర్‌కే కాలనీకి చెందిన చిన్న అనే వ్యక్తిని గతేడాది హత్య చేసిన కేసులో జాదవ్ సంతోష్, పందిగుట్ట అశోక్ నిందితులుగా ఉన్నారు. ఈ కేసు కోర్టులో పెండింగ్ ట్రయల్ నడుస్తుంది. నిందితులుగా ఉన్న జాదవ్ సంతోష్, పందిగుట్ట అశోక్ జిల్లా కోర్టుకు ఇచ్చిన తేదీల వారీగా హాజరు కావాల్సి ఉంటుంది. జాదవ్ సంతోష్ హాజరు అవుతున్నాడు. కానీ పందిగుట్ట అశోక్ పెండింగ్ ట్రయల్ హాజరు కాక పరారీలోగా ఉన్నాడు. అశోక్ బెయిల్ కోసం రూ.20 వేల షూరిటీని టేకుల సంజీవ్, గుండలవర్ శివరాం కలిసి ఇచ్చారు. షూరిటీకి ఇచ్చినా నగదు జిల్లా కోర్టులో ప్రొడ్యూస్ చేయకపోవడంతో షూరిటీ ఇచ్చిన ఇద్దరికి సోమవారం మూడు నెలల పాటు జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి టీ ప్రభాకర్ రావ్ తీర్పునిచ్చినట్లు మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి ఆరుగురు అరెస్ట్, రిమాండ్

ఎదులాపురం, సెప్టెంబర్ 30: వ్యభిచార గృహంపై దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ..మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌లో ఇంట్లో అంకత్ రవీందర్, సరోజలు అద్దెకు తీసుకొని సప్లయర్ పుష్పతో బాధితురాలు వ్యభిచార గృహం నడిపిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు వ్యభిచార గృహంపై దాడి చేసి అంకత్ రవీందర్, సరోజ, పుష్ప, బాధితరాలు, ముగ్గురు విటులు మహేశ్, నవనీత్, చౌహాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్ఐ తెలిపారు. కాగా బాధిత మహిళను సఖీ కేంద్రానికి పంపించినట్లు పేర్కొన్నారు.

అక్రమ వాటర్ ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలి

పెంబి, సెప్టెంబర్ 30 : ఇటిక్యాల గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని తహసీల్ కార్యాలయంలో డీటీ లచ్చిరాం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమాకాంత్‌కు సోమవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీవో రమాకాంత్ ఇటిక్యాలలో చేపడుతున్న నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పంచాయతీకార్యదర్శి ద్వారా నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఇక్కడ ఇటిక్యాల మాజీ సర్పంచ్ మహేందర్, నాయకులు గోవింద్, షమీ, గణేశ్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను అభినందించిన కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30 : బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు అందుకున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను సోమవారం కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారుల సమక్షంలో కలెక్టర్ సమావేశ మందిరంలో అభినందించారు. హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును ఈ నెల 27న అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు సాధించేలా ప్రోత్సహించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శదంపతులు వినోద్‌కుమార్ విజయలక్ష్మి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 30: నిర్మల్ జిల్లా వైద్యారోగ్య శాఖలో డీపీఎంవోగా విధులు నిర్వహిస్తున్న జొన్న వినోద్‌కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ అతని భార్య విజయలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. వారి మరణానంతరం భౌతిక దేహాలు వైద్య కళాశాలకు అప్పగిస్తూ సోమవారం అంగీకార పత్రాన్ని జిల్లా వైద్యాధికారి రాజేందర్‌కు అందించారు. వారిని కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో పీవోలు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, నైనారెడ్డి, సౌమ్య, మాస్ మీడియా అధికారి రవీందర్, కేఎన్ గౌడ్, సంతోష్, వేణుగోపాలరావు పాల్గొన్నారు.